manachourasta

# మన చౌరాస్తా

The Complete News way

మన చౌరాస్తా Telugu News Channel

సంపుటి : 01 | సంచిక : 212 | బుధవారం | 29.01.2025




## ఓరుగల్లు అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి

- సీఎం రేవంత్‌రెడ్డి వెల్లడి
- సీఎంను కలిసిన ఉమ్మడి వరంగల్ జిల్లా ఎమ్మెల్యేల బృందం
- జిల్లా అభివృద్ధిపై సమగ్ర చర్చ

**మన చౌరాస్తా, జనగామ ప్రతినిధి :**

ఉమ్మడి వరంగల్ అభివృద్ధిపై ప్రభుత్వ ప్రత్యేక దృష్టి సారించిందని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. ఉమ్మడి వరంగల్‌కు చెందిన మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, ఎమ్మెల్యేలు రేవూరి ప్రకాష్ రెడ్డి, గండ్ర సత్యనారాయణ రావు, కేఆర్.నాగరాజు, రాంచంద్రు నాయక్, మామిడాల యశస్విని రెడ్డి, పీసీపీసి ఉపాధ్యక్షులు దొమ్మాటి సాంబయ్య మంగళవారం సీఎంను కలిశారు. ఈ సందర్భంగా ఉమ్మడి జిల్లాలో పలు అభివృద్ధి పనులపై చర్చించారు. వరంగల్ నగరంలో నిర్మాణంలో ఉన్న సూపర్ స్పెషాలిటీ హాస్పటల్ పనులను వేగవంతం చేసి వీలైనంత తొందరలో హాస్పిటల్ ను ప్రారంభించి జిల్లా ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందుబాటులోకి తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు. అలాగే రాంపూర్ మడికొండ గ్రామాల మధ్యలో ఉన్న డంపింగ్ యార్డ్ ద్వారా గాలి, తాగునీరు కలుషితం అవుతుందని విపరీతమైన పొగ ద్వారా చుట్టు పక్కల గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, తక్షణమే డంపింగ్ యార్డ్ ను అక్కడి నుంచి తరలించాలని కోరారు. గ్రేటర్ వరంగల్ నగరానికి మంజూరైన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు సంబంధించి డీపీఆర్ తయారు చేసి త్వరితగతిన పనులు చేపట్టే విధంగా అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని కోరారు. వరంగల్ ఔటర్ రింగ్ రోడ్ కు సంబంధించిన ఎస్టిమేషన్స్ తొందరగా తయారుచేసి పనులు ప్రారంభించాలని కోరారు. వీటన్నింటిపై సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంబంధిత అధికారులకు ఫోన్ చేసి స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. అలాగే జనవరి 31 నాడు సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ పనులపై సమీక్ష సమావేశం నిర్వహించడానికి నిర్ణయం తీసుకున్నారు. అడిగిన వెంటనే వరంగల్ అభివృద్ధిపై సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రికి ఎమ్మెల్యేలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం స్టేషన్ ఘనపూర్ పంచాయితీని మున్సిపాలిటీగా ప్రకటించినందుకు అభినందనలు తెలుపుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి పుష్ప గుచ్చం అందజేసి శాలువాతో సత్కరించారు.



## పదిలో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలి

- బోధన ఎలా ఉంది, భోజనాలు ఎలా ఉంటున్నాయ్
- ఆరా తీసిన కలెక్టర్ రిజ్వాన్ బాషా

2 లో



## ఏసీబీకి చిక్కిన ఎస్సై, కానిస్టేబుల్

- బియ్యం వ్యాపారుల నుంచి రూ.3 లక్షలు డిమాండ్

3



## పేదల కళ్లలో ఆనందం నింపిన సీఎం

- జనగామ మార్కెట్ చైర్మన్ శివరాజ్

3




## కవులు, కళాకారులు సమాజ చైతన్యమూర్తులు

- లయన్స్ పూర్వ గవర్నర్ కన్న

2



# పదిలో వంద శాతం ఉత్తీర్ణతను సాధించాలి

- ధరణి పెండింగ్ దరఖాస్తులను వెంటనే పూర్తిచేయాలి
- కుల, జనన, ఆదాయ ధ్రువపత్రాలను త్వరగా జారీ చేయాలి
- అధికారులకు కలెక్టర్ రిజ్వాన్ బాషా ఆదేశాలు

**దేవరుప్పుల, మన చౌరాస్తా :** పదిలో వంద శాతం ఉత్తీర్ణతను సాధించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సూచించారు. మంగళవారం జిల్లాలోని దేవరుప్పుల మండలంలోని కేజీబీవీ పాఠశాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, విద్యార్థుల హాజరు రిజిస్టర్లను తనిఖీ చేసి, అకౌంటెంట్ హరిత, స్వీపర్ మమత హాజరు విషయంలో కొంత అసంతృప్తితో ఆగ్రహం వ్యక్తం చేశారు. నెలలో ఎక్కువ రోజులు సెలవు పెట్టకూడదని, ఎటువంటి సమాచారం ఇవ్వకుండా విధులకు హాజరు కాని వారిపై శాఖాపరమైన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రతి రోజూ సమయపాలన పాటిస్తూ బడికి హాజరు కావాలని ఆదేశించారు. తద్వారా విద్యార్థులు సైతం నిత్యం పాఠశాలకు వచ్చేలా చూడాలని స్పష్టం చేశారు. అలాగే వంట సరుకులను నిల్వ చేసే గదిలోని ధాన్యం బస్తాల తూకాన్ని పరిశీలించారు. పప్పులు, వంట నూనె, కూరగాయలు, ఆకుకూరలు, కోడిగుడ్లు, వేరుశనగలు, రవ్వ, తదితర వాటన్నిటి నాణ్యతను క్షుణ్ణంగా పర్యవేక్షించి, ఆహార ప్యాకెట్ల గడువు తేదీని సరిచూసుకోవాలని సిబ్బందికి సూచించారు. అనంతరం పదో తరగతి చదువుతున్న విద్యార్థులతో ముఖాముఖి అయ్యారు. ప్రతి సబ్జెక్టులోని వారి అభ్యాసన సామర్థ్యాలను పరీక్షించి, విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని మరింతగా పెంచారు. గత సంవత్సరం పదిలో వంద శాతం ఫలితాలు వచ్చాయని, ఈ ఏడు కూడా అదే స్ఫూర్తిని కొనసాగిస్తూ వచ్చే పది ఫలితాల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని, ప్రతి ఒక్కరూ 10/10 జీపీఏ తెచ్చుకోవాలని విద్యార్థులకు సూచించారు. అలాగే ఇటీవల జరిగిన విద్యార్థుల ఎఫ్ఏ 3 మార్కుల గురించి ఆరా తీశారు. వంద శాతం పాఠ్య ప్రణాళికతో ఫిబ్రవరి 4 నుంచి సబ్జెక్టుల వారీగా జరగబోయే మాక్ టెస్ట్‌లో విద్యార్థులకు ఉత్తమ ఫలితాలు వచ్చేలా సాధన చేయించే దిశగా ఉపాధ్యాయులు నిరంతరం కృషి చేయాలన్నారు. అనంతరం



విద్యార్థులతో కలిసి భోజనం చేస్తూ ముచ్చటించారు. అనంతరం అదే మండల పరిధిలో గల తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించారు. ఈ నేపథ్యంలో రికార్డు రూంను తనిఖీ చేసి, సిబ్బందికి పలు సూచనలు చేశారు. అలాగే ధరణి పెండింగ్ దరఖాస్తుల గురించి ఆరా తీసి, వెంటనే పూర్తిచేయాలని ఆదేశించారు. అదే విధంగా మీసేవా ద్వారా వచ్చిన దరఖాస్తులను పరిశీలించి, కుల, ఆదాయ, జనన ధ్రువపత్రాలను త్వరితగతిన జారీ చేయాలని సూచించారు. ఈ తనిఖీలో కలెక్టర్ వెంట జీసీడీఓ గౌసియా బేగం, తహసీల్దార్ మహిపాల్ రెడ్డి, ఆర్ఐ రాజు, సంబంధిత సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యార్థులు, ఆటో డ్రైవర్లకు సీఐ కౌన్సెలింగ్

**పాలకుర్తి, మన చౌరాస్తా :** జనగామ జిల్లా పాలకుర్తి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ గట్ల మహేందర్ రెడ్డి మంగళవారం వాహన తనిఖీ చేపట్టారు. పాలకుర్తి నుంచి కొండాపూర్‌కు 18 మంది పాఠశాల విద్యార్థులను ఎక్కించుకుని వెళ్తున్న ఆటోను ఆయన గుర్తించారు. ఆటోలను ఆపి విద్యార్థులు, ఆటో డ్రైవర్లకు కౌన్సిలింగ్ ఇచ్చారు. సామర్థ్యానికి మించి తీసుకెళ్లవద్దని డ్రైవర్‌ను హెచ్చరించారు. ఓవర్‌లోడింగ్ ఆటోలలో పిల్లలను వెళ్లనివ్వకుండా తల్లిదండ్రులకు సైతం అవగాహన కల్పించారు. ప్రమాదాల నివారణకు తల్లిదండ్రులు తమ పిల్లలను పాఠశాలలకు పంపే సమయంలో జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ఎస్ఐలు పవన్ కుమార్, లింగారెడ్డి పాల్గొన్నారు.





# వృద్ధాశ్రమాన్ని పరిశీలించిన అదనపు కలెక్టర్ పింకేష్

**జనగామ టౌన్, మన చౌరాస్తా :** జిల్లాలోని కళ్లెం రోడ్డులో ఉన్న వృద్ధాశ్రమాన్ని జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వృద్ధుల సంక్షేమం, వారికి అందిస్తున్న సేవలు, ఆశ్రమ నిర్వహణ, సంబంధిత రిజిస్టర్లను తనిఖీ చేశారు. అలాగే ఆశ్రమంలోని వంట గది, స్టార్ రూం, భోజనశాలను పర్యవేక్షించి, నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. అదే విధంగా ఆశ్రమంలోని వృద్ధులతో ఆప్యాయంగా మాట్లాడారు. ఆరోగ్యం ఎలా ఉంది? ఆశ్రమంలో అందిస్తున్న సౌకర్యాలు, భోజనం, తదితర వసతులు ఎలా ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. వారికి అందించే సేవల్లో ప్రత్యేక శ్రద్ధ వహించాలని, తద్వారా వారిలో మానసిక ఆందోళన దూరమవుతుందని సూచించారు. ఈ పరిశీలనలో అదనపు కలెక్టర్ వెంట డీడబ్ల్యూఓ ఫ్లోరెన్స్, ఎఫ్ఆర్ఓ రాజు, ఆరోగ్య శాఖ పీఓ భాస్కర్, ఆశ్రమ నిర్వాహకులు, సిబ్బంది పాల్గొన్నారు.




# కవులు, కళాకారులు సమాజ చైతన్యమూర్తులు

- లయన్స్ పూర్వ జిల్లా గవర్నర్ కన్న పరశురాములు

**జనగామ టౌన్, మన చౌరాస్తా :** కవులు, కళాకారులు సమాజ చైతన్యమూర్తులని లయన్స్ ఇంటర్నేషనల్ పూర్వ జిల్లా గవర్నర్ లయన్ కన్న పరశురాములు అన్నారు. పూర్వ జిల్లా గవర్నర్ కవి, రచయిత లయన్ పొట్లపల్లి శ్రీనివాసరావు పుట్టిన రోజు సందర్భంగా సోమవారం రాత్రి లయన్స్ క్లబ్ జనగామ, జనగామ ఆబాద్ సంయుక్త ఆధ్వర్యంలో వైఎస్ఎస్ఆర్ లయన్స్ భవన్‌లో ఏర్పాటు చేసిన అభినందన సమావేశానికి అధ్యక్షుడు వై.సంజీవ రెడ్డి అధ్యక్షత వహించగా పరశురాములు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం పథకాల గురించి ప్రజలకు అవగాహన కల్పించటంలో కవులు, కళాకారులు పాత్ర కీలకం అన్నారు. కార్యక్రమ సమన్వయ కర్తలు, జోన్ చైర్మన్లు పజ్జూరి జయహరి, శ్రీభాష్యం రఘు, నాగబండి రవీందర్ సన్మాన గ్రహీతలను సభకు పరిచయం చేశారు. కొలిపాక బాలయ్య, లగిశెట్టి ప్రభాకర్, జి.కృష్ణ, గుగ్గిళ్ల నరసయ్య, పెట్లోజు సోమేశ్వరచారి, జనగామ శంకర్లను శాలువాలు జ్ఞాపకాలతో సన్మానించారు. సన్మానానికి స్పందించిన జి.కృష్ణ మాట్లాడుతూ రంగస్థలంలో రారాజులు నిజజీవితంలో దుర్భలులమైన మమ్మల్ని మా సేవలను గుర్తిస్తూ సత్మానించడం అదృష్టంగా భావిస్తున్నామన్నారు. డా.గంగిశెట్టి ప్రమోద్ కుమార్, కృష్ణజీవన్ బజాజ్, పులగం సురేశ్ కుమార్ పాల్గొన్నారు.

**జనగామ సూర్య క్లబ్‌లో..**

ఇదే సందర్భం పురస్కరించుకొని లయన్స్ క్లబ్ జనగామ సూర్య క్లబ్ అధ్యక్షుడు నల్లా యాదగిరి అధ్యక్షతన రీజియన్ చైర్మన్ చందుపట్ల రవీందర్ రెడ్డి కార్యాలయ ఆవరణలో జరిగిన సమావేశంలో కవి లగిశెట్టి ప్రభాకర్, కళాకారుడు జి.కృష్ణ, చిత్ర కారుడు మసురం రాజేంద్రప్రసాద్‌లను సన్మానించారు. కార్యక్రమంలో రవి నాయక్, డి.పూర్ణచందర్, చల్లా శ్రీనివాస్ రెడ్డి, జి.కిషోర్ కుమార్ పాల్గొన్నారు.

Local News

# ఏసీబీకి చిక్కిన తిరుమలగిరి ఎస్సై

**స్యూరపేట , మన చౌరాస్తా ప్రతినిధి :**

- పీడీఎస్ బియ్యం ముఠా నుంచి రూ.3 లక్షల లంచం డిమాండ్
- రూ. 1.3 లక్షలకు డీల్
- ఫోన్ పే ద్వారా రూ. 60 వేలు..
- నేరుగా రూ. 70 వేలు తీసుకుంటూ దొరికిన ఎస్సై, కానిస్టేబుల్
- సూర్యపేట జిల్లా తిరుమలగిరి లో ఘటన



అక్రమంగా పీడీఎస్ బియ్యం తరలించే ముఠా నుంచి రూ. 3 లక్షలు లంచం డిమాండ్ చేసిఏ ఓ ఎస్సై ఏసీబీకి చిక్కిన ఘటన సూర్యాపేట జిల్లాలో జరిగింది. జిల్లాలోని తిరుమలగిరి పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వర్తిస్తున్న ఎస్సై సురేశ్ , కానిస్టేబుల్ నాగరాజులు గతంలోనే రూ. 30 వేలు ఫోన్ పే ద్వారా తీసుకోగా.. మంగళవారం లక్ష రూపాయలు లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుబడ్డారు. ఏసీబీ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. ఇటీవల అక్రమంగా రేషన్ బియ్యం తరలిస్తున్న విషయంలో సిద్దిపేట జిల్లా వడ్డేపల్లి కి చెందిన మాజీ సర్పంచ్ చంద్రశేఖర్ అనే వ్యక్తిని తిరుమలగిరి పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. బి ఎన్ ఎస్ ఎస్ అండర్ సెక్షన్ 35 కింద నోటీసు మాత్రమే ఇచ్చి రిమాండ్ చేయకుండా ఉండడానికి గాను పోలీసులు లంచం అడిగారు. బాధితుడిని ఎస్ ఐ రూ. 3 లక్షలు డిమాండు చేశారు. చివరకు రూ. 1.30 లక్షలకు డీల్ ఒకే చెప్పాడని బాధితుడు చంద్రశేఖర్ తెలిపారు. మొదటి విడతగా రూ. 30 వేల ను ఫోన్ పే ద్వారా సూర్యాపేట లక్ష్మీ ఫీలింగ్ స్టేషన్ అకౌంట్ కు పోలీసులు బదిలీ చేయించుకున్నారు. మరొక రోజు ఏ 2 నాగరాజు రూ. 30 వేలు ఫోన్ పే ద్వారా అకౌంట్ కు బదిలీ చేయించుకున్నారు. ఒప్పందం ప్రకారం మిగత బ్యాలెన్స్ ఉన్న రూ. 70 వేలను ఎస్సై సురేష్, కానిస్టేబుల్ నాగరాజు మంగళవారం తీసుకుంటుండగా ఏసీ బీ అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఇద్దరిని అదుపులోకి తీసుకొన్నారు. నాంపల్లి ఏసీబీ కోర్టులో ప్రవేశపెట్టినట్టు ఏసీబీ అధికారులు తెలిపారు.



# కాజీపేట బస్టాండ్ కోసం స్థల పరిశీలన

**కాజీపేట , మన చౌరాస్తా :** కాజీపేట రైల్వే ఆవరణలో నూతన బస్టాండ్ ఏర్పాటుకు అధికారులతో కలిసి వరంగల్ ఎంపీ కడియం కావ్య మంగళవారం స్థల పరిశీలన చేశారు. విస్తృతమైన రైల్వే కనెక్షన్‌లలో కీలకమైన జంక్షన్ కాజీపేట అని, ఏడాదిలోపు కాజీపేట నూతన బస్టాండ్ ఏర్పాటు చేస్తామని అన్నారు.నూతన బస్టాండ్ ఏర్పాటుతో ప్రయాణికుల కష్టాలు తీరుతాయని అన్నారు. వరంగల్ అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. ఎన్నో ఏళ్లుగా కాజీపేట బస్టాండ్ ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నా గత ప్రభుత్వం పట్టించుకోలేదని ఆరోపించారు. పార్లమెంట్ లో కాజీపేట రైల్వే డివిజన్ ఏర్పాటుకు కృషి చేస్తానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి , వరంగల్ మేయర్ గుండు సుధారాణి, జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, అడిషనల్ డివిజనల్ రైల్వే మేనేజర్ సికింద్రాబాద్ ఎం గోపాల్, సీనియర్ డివిజనల్ ఇంజనీర్ ప్రంజల్ కేశర్వాణి బృందం పరిశీలించారు. అధికారులతో కలిసి మ్యాప్ ద్వారా స్థలాన్ని పరిశీలించారు.

# సీఎం ఫ్లెక్సీకి క్షీరాభిషేకం



**పాలకుర్తి, మన చౌరాస్తా :** ప్రభుత్వం రైతు భరోసాను అమలు చేయడంతో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలకుర్తి, దేవరుప్పుల, కొడకండ్ల మండల కేంద్రాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు మంగళవారం క్షీరాభిషేకం నిర్వహించారు. పాలకుర్తిలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్య నారాయణ, మండల పార్టీ అధ్యక్షులు గిరగాని కుమారస్వామి, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ లావుడ్యా మంజుల భాస్కర్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. మండల ప్రధాన కార్యదర్శి బైరు భార్గవ్, ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు జలగం కుమార్, గ్రామశాఖ అధ్యక్షులు కమ్మగారి నాగయ్య, సీనియర్ నాయకులు గంగు కృష్ణమూర్తి, పెనుగొండ రమేష్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు గాదపాక భాస్కర్ పాల్గొన్నారు.



# పేదల కళ్లల్లో ఆనందం నింపిన సీఎం రేవంత్‌రెడ్డి

**జనగామ మార్కెట్ చైర్మన్ శివరాజ్ యాదవ్**

**జనగామ, మన చౌరాస్తా :** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రజా పాలనను భాగంగా 4 పథకాలను అమలు చేసి సీఎం రేవంత్ రెడ్డి పేద ప్రజలు, రైతుల కళ్లల్లో ఆనందం నింపారని జనగామ మార్కెట్ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్ అన్నారు. పథకాలు అమలు చేసిన సీఎంకు కృతజ్ఞతలు తెలుపుతూ జనగామ మండంలోని ఎర్రకుంట తండాలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపాటానికి మంగళవారం క్షీరాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనగామ నియోజకవర్గంలో అభివృద్ధి కోసం అనునిత్యం పరితపిస్తూ నేత డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి అని, ఆయనకు ఎర్రకుంట తండా గ్రామం తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లింగాల నర్సిరెడ్డి, మాజీ ఎంపీటీసీ బోజియ నయక్, సేవాదళ్ నాయకులు దాసరి శేఖర్ ఏఎంసీ డైరెక్టర్లు నామాల శ్రీనివాస్, బనోతు బన్సీ నాయక్, తుపాకుల రాములు గుండా శ్రీధర్ రెడ్డి, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీకాంత్ నాయక్, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు సుమన్ నాయక్, బనుక ప్రభాకర్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు మారబోయిన ప్రకాష్ యాదవ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు నామాల భిక్షపతి, నిల రజినీకాంత్, నరేందర్ రెడ్డి, రమేష్, రఘు గౌడ్, ముక్కెర యాదగిరి, కమలాకర్, కరుణాకర్, సంతోష్, రమేష్, రాజు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.




# గ్రామాల్లో కాంగ్రెస్ సంబురాలు

**బచ్చన్నపేట, మన చౌరాస్తా :** కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను హర్శిస్తూ మండలంలోని సాల్వాపూర్లో పార్టీ నాయకుల ఆధ్వర్యంలో సంబురాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి, డీసీసీ అధ్యక్షుడు కొమ్మురి ప్రతాపరెడ్డి చిత్రపటాలకు బచ్చన్నపేట మండల అధ్యక్షుడు నూకల బాల్‌రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు బత్తిని వెంకటేష్ గౌడ్, సీనియర్ నాయకుడు మాజీ సర్పంచ్ హరిబాబు గౌడ్ ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సాల్వాపూర్ గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్ట్ గ్రామ పంచాయతీగా సెలెక్ట్ చేసి లబ్ధిదారులకు నాలుగు సంక్షేమ పథకాలు అందజేసినందుకు సీఎం రేవంత్ రెడ్డికి, డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. మండలంలో మారుమూల గ్రామమైన సాల్వాపూర్ గ్రామాన్ని గుర్తించి , పథకాలు అందరికీ అందించినందుకు కాంగ్రెస్ పార్టీకి రుణపడి ఉంటామన్నారు. కార్యక్రమంలో జిల్లెల్ల దయాకర్ రెడ్డి, ఆముదాల మల్లారెడ్డి, గిద్దెల రమేష్, కోడూరి మహాత్మాచారి, నీల రమేష్, గ్రామ యూత్ అధ్యక్షుడు గీస సతీష్, సీనియర్ నాయకుడు తిగుల్లా బాలయ్య, కీసరి రమేష్, క్రోతోజు బాలాచారి, నడి గొట్టు శ్రీకాంత్, గర్నపల్లి ఆంజనేయులు, చీర్ల వెంకటమ్మ కుమార్, వల్లూరి మంజుల రవి, కుక్కలఐలయ్య పడాల చిన్న నరసయ్య, కొంచెం చంద్రయ్య, తీగుళ్ల హరిబాబు ,గర్నపల్లి నరేందర్, చీర్ల మహేష్ ,సింగారం బాలయ్య, తీగుళ్ల కిష్టయ్య, బోయిన విగ్నేష్, మాసపేట నాగయ్య, కృష్ణ ,మహేష్, హరిబాబు, కడారి లింగమ్మ, సుశీల, పార్వతమ్మ, సంధ్య, కొండ స్వామి పాల్గొన్నారు.




## అదిరిపోయిన
# తండేల్ ట్రైలర్

తండేల్! యువ సామ్రాట్ అక్కినేని నాగచైతన్య చేస్తున్న ఈ సినిమాపై ఇప్పుడు మంచి అంచనాలున్నాయి. ప్రీ రిలీజ్ బిజినెస్ చాలా బాగా చేస్తుందన్న కామెంట్సు ఉన్నాయి. ఇక ఈ కామెంట్స్ నిజమన్నట్టు ఈ మూవీ నాన్ థియేట్రికల్ రైట్స్ రూ.50 కోట్లు పలికిందని వినికిడి. ఇక థియేట్రికల్ రైట్స్ మ్యాటర్‌కొస్తే.. అవి కూడా రికార్డ్ లెవల్లో పలుకుతున్నాయని తెలుస్తోంది. ఇక ఈ విషయం పక్కకు పెడితే గీతా ఆర్ట్స్ ప్రస్టీజియస్ ప్రాజెక్ట్ గా తెరకెక్కుతున్న ఈ మూవీ ఫిబ్ 7న వరల్డ్ వైడ్ రిలీజ్ కానుంది. తాజాగా తండేల్ ట్రైలర్ ను విడుదల చేశారు. ఈ ట్రైలర్ లో నాగ చైతన్య, సాయి పల్లవి తమ నటనతో ఆకట్టుకున్నారు. ముఖ్యంగా నాగచైతన్య మత్యకారుడిగా అద్భుతంగా ఆకట్టుకున్నాడు. ఉత్తరాంధ్ర యాసతో చెప్పే డైలాగ్స్ ఆకట్టుకున్నాయి. అలాగే సాయి పల్లవి ఎప్పటిలానే తన సహజ నటనతో కట్టిపడేసింది . అలాగే దేవీ శ్రీ మ్యూజిక్ కూడా అలరించింది. మొత్తంగా ఈ సినిమా ఓ అందమైన ప్రేమకథగా ప్రేక్షకుల ముందుకు రానుంది. విడుదలకు ముందే ఈ సినిమా రికార్డు స్థాయిలో డీల్ చేసి కోట్ల రూపాయల వసూళ్లు రాబట్టింది. తండేల్ మూవీ ఓటీటీ రైట్స్ భారీ ధరకు అమ్ముడయ్యాయని తెలుస్తోంది. ప్రముఖ ఓటీటీ సంస్థ తండేల్ సినిమా రైట్స్ ను ఫ్యాన్సీ రేటుకు కొనుగోలు చేసిందని టాక్. నాగ చైతన్య 'తాండల్' సినిమా హక్కుల కోసం నెట్‌ఫ్లిక్స్‌తో రూ.40 కోట్లకు డీల్ జరిగిందని తెలుస్తోంది. దీంతో ఈ సినిమా విడుదలకు ముందే రూ.40 కోట్లు రాబట్టింది. ఇక ఈ సినిమా రిలీజ్ తర్వాత ఎలాంటి విజయాన్ని సాధిస్తుందో చూడాలి.